## మేడారం తల్లుల సేవలో కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ వాలంటీర్లు




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ..




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 31 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 28 జనవరి 2026


## నేటి నుంచే మేడారం జాతర

మొదలైన జాతర సందడి

పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం




## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు






## యాసిడ్ దాడుల కేసులో
# కీలక మలుపు

- నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం
- సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు మిగతా2లో...

## ప్రజలకు అత్యుత్తమ
# సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి




**హైదరాబాద్,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో మిగతా2లో...

## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య
# స్వేచ్ఛావాణిజ్యం

- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు



**న్యూఢిల్లీ,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. మిగతా2లో...



## సింగరేణి బొగ్గు స్కామ్‌పై
# దర్యాప్తు జరిపించండి

- గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై మిగతా2లో...

## దోచుకుంటున్న
# కార్పోరేట్ స్కూళ్లు

- తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి

**నల్లగొండ,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా.



కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. మిగతా2లో...



## మేడారం జాతర శుభాకాంక్షలు
# తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లేవారికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అమ్మవార్ల దర్శనంతో కృపకు పాత్రులై, ఆధ్యాత్మిక శాంతిని పొందాలని సీఎం ఆకాంక్షించారు. దర్శనానంతరం ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. మేడారం జాతరకు అవసరమైన మిగతా2లో...

## మోగిన తెలంగాణ
# మున్సిపల్ నగారా







- ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

**హైదరాబాద్,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ మిగతా2లో...



## తాను చెబుతున్న
# మొదటి దయ్యం అతనే...

- అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి
- కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్
- మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

**హైదరాబాద్,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత మిగతా2లో...

# నేటి నుంచే మేడారం జాతర

**ములుగు,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్ని ర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గద్దెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడు కుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గద్దెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖిలపక్షభేటీ జరిగింది. సమావేశా నంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశా లపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజా సమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్‌లు పాల్గొన్నారు.

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ. 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు.

ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు.

అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ. 10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. సింగరేణి కుం భకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం' అని కేటీఆర్ తెలిపారు.

## మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని సీఎం తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

## మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే...

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు.ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్దులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్దులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మెరిట్ అవార్డ్స్ కార్యక్రమం

**హనుమకొండ : జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో మెరిట్ అవార్డ్స్ ప్రజెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజనీలత, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్ పాల్గొనగా, ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా డాక్టర్ డివి భాస్కరరావు రిటైర్డ్ రీడర్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ మరియు పులి సారంగపాణి, డాక్టర్ పి వి ప్రసాద్ రావు, డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ సత్యనారాయణరావు, ఎస్ డాక్టర్ ఎస్ వినోద్రావు అతిథులుగా హాజరైనారు. సమావేశ అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ శ వాణిజ్య శాస్త్ర విభాగం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినదని, కార్యక్రమాన్ని




దాతలుగా వ్యవహరిస్తున్న డాక్టర్ డివి భాస్కరరావు గారి ఔన్నత్యానికి కృతజ్ఞతలు తెలియజేసినారు . మెరిట్ అవార్డ్స్ దాత డాక్టర్ డివి భాస్కర రావు గారు దాదాపు అర లక్ష రూపాయలతో బీకాం, బీబీఏ లో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికం అందించడం జరిగినది. ప్రతి సెమిస్టర్లు మొదటి మరియు సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా నేర్చుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని, భావి సమాజంలో క్రియాశీలక వ్యక్తులుగా మారాలని, ఐఏఎస్ ,ఐపీఎస్ ఉన్నత ఉద్యోగాలను సాధించడమే



కాకుండా ,వివిధ వ్యక్తులకు ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగడం ద్వారా పెద్ద స్థాయిలో వ్యాపారాలను ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ మధ్యనే కళాశాల నుండి రిటైర్ అయిన డాక్టర్ వినోద రావు 2026 విద్యా సంవత్సరం నుండి వాణిజ్య శాస్త్రంలో టాపర్ విద్యార్థికి గోల్డ్ మెడల్ అందిస్తానని సమావేశంలో తెలియజేయడం జరిగినది వారికి సమావేశం అభినందనలు తెలిపినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజనీలత ,ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ డి రాజశేఖర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్, వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ జె చిన్న ,డాక్టర్ యాకూబ్, డాక్టర్ శివ నాగ శ్రీను, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ జీకే కుమార్, డాక్టర్ నవీన్, వినయ్ ,బాలకృష్ణ ,డాక్టర్ వందన, డాక్టర్ సునీత ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసినది.

# మేడారం తల్లుల సేవలో కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ వాలంటీర్లు







**మేడారం: జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం నిర్వహిస్తున్న మేడారం మెగా క్యాంపులో పాల్గొనేందుకు కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ వాలంటీర్లు 36 మంది ఎంపిక చేయబడినారు. కాకతీయ ప్రభుత్వ కళాశాల నందు గల మూడు యూనిట్ల నుండి జాతీయ సేవా పథకం వాలంటీర్లు సేవా ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ వాలంటీర్లను, ప్రోగ్రాం అధికారులను అభినందించినారు ఎంపిక చేయబడిన వాలంటీర్లు విశ్వవిద్యాలయ పక్షాన మేడారం మహా జాతరలు వివిధ స్థలాలలో అనగా తల్లుల గద్దెల దగ్గర, క్యూలైన్లలో ,పిల్లలు తప్పిపోయిన శిబిరాలలో, ఆర్టీసీ బస్టాండ్లలో వివిధ ప్రదేశాలలో సేవలందించడంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ బి సీతారాములు, డాక్టర్ గన్ సింగ్ వాలంటీర్లకు క్యాంపులో మెలగవలసిన విధానాన్ని, సేవలందించాల్సిన పద్ధతిని, అధికారులకు అందుబాటులో ఉండాల్సిన విధానాన్ని ,సవివరంగా వివరించి విశ్వవిద్యాలయ క్యాంపు వాలంటీర్లతో పంపడం జరిగినది ఈ క్యాంపు జనవరి 26 నుండి జనవరి 31 వరకు కొనసాగుతుంది.

# పని చేయిస్తే బాధ్యత లేదా..?

**● కంపెనీల నిర్లక్ష్యానికి మరో బలి పాము కాటుతో కూలీ ప్రాణాపాయం!**

**ములుగు జిల్లా , జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఎటూర్ నాగారం మండలం రాంపూర్ గ్రామంములుగు జిల్లా ఎటూర్ నాగారం మండలం రాంపూర్ గ్రామంలో పని చేస్తున్న కుడుముల సమ్మయ్య అనే కూలీపై పాము దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఘటన అనంతరం బాధితుడిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదానికి బాధ్యత ఎవరిది..?మొక్కజొన్న, సజ్జ పంటల పనుల కోసం రైతు కూలీలను అడవులు, పొలాల మధ్యకు పంపిస్తున్న సీడ్ కంపెనీలు డీలర్లు ఏజెంట్లు కనీస భద్రతా చర్యలు కూడా తీసుకోవడం లేదు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భద్రతా సామగ్రి శూన్యంపని చేయిస్తున్న సమయంలో కూలీలకుగ్లౌజులు షూస్ మాస్కులు క్యాప్ ప్రాథమిక వైద్య సౌకర్యంఏదీ ఇవ్వకుండా, జనాభా ప్రాణాలతో



చెలగాటం ఆడుతున్నారు అంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. డీలర్ నిర్లక్ష్యం నరేష్ డీలర్పై ఆరోపణలుఈ పనులకు సంబంధించి ఉన్న నరేష్ డీలర్ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కూలీలను పొలాలకు పంపిస్తున్నారని, ప్రమాదం జరిగాక కూడా బాధిత కుటుంబాన్ని పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కంపెనీలు దునియా జాగ్రత్తలు కూలీలకు మాత్రం నిర్లక్ష్యంఒకవైపు కంపెనీ ప్రతినిధులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ,మరోవైపు కూలీలను మాత్రం రక్షణ లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టడం ఎంతవరకు న్యాయం?అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో మొదలయ్యాయి.

నష్టపరిహారం ఇవ్వాల్సిందే!బాధితుడు కుడుముల సమ్మయ్యకుతక్షణ వైద్య ఖర్చులుతగిన నష్టపరిహారంబాధిత కుటుంబానికి భరోసాఇవన్నీ సంబంధిత సీడ్ కంపెనీలు / ఏజెంట్లు తప్పనిసరిగా చెల్లించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించాలిఈ ఘటనపైకార్మిక శాఖ వ్యవసాయ శాఖజిల్లా అధికారులుతక్షణమే విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీలు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



# జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ..




**హనుమకొండ : జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ నందు జాతీయ సేవా పథకం మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని రిపబ్లిక్ డే రోజున కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రాంగణం నుండి అశోక జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించబడినది. ఇట్టి ర్యాలీని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య రక్షణకు ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదని, ప్రతి వయోజనుడు ఓటు హక్కులు పాల్గొనాలని, ఎటువంటి ప్రలోభాలకు ఓటరు లొంగకూడదని, ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఓటర్ యొక్క బాధ్యత అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజనీలత, డాక్టర్ డి రాజశేఖర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ బి సీతారాములు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ గన్ సింగ్ ,ఎన్సిసి కేర్ టేకర్రాజేందర్ ,డాక్టర్ ప్రసూనలు, ఎగ్జామ్స్ కంట్రోలర్ డాక్టర్ శివ నాగ శ్రీను ,డాక్టర్ జె చిన్న, ,డాక్టర్ దినకర్, డాక్టర్ రామ్ రెడ్డి డాక్టర్ సమత, డాక్టర్ పల్లవి, డాక్టర్ గౌరీ , డాక్టర్ రమేష్, డాక్టర్ రోహిణి ,డాక్టర్ కోమల, డాక్టర్ సుమతి.డాక్టర్ రమేష్,అధ్యాపక బృందము పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు ఓట్ ఫర్ సూర్అంటూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలు చేసినారు. అధ్యాపక బృందము పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఓట్ ఫర్ సూర్అంటూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలు చేసినారు.

# పాత సెల్ఫోన్ అమ్మితే నష్టం ఎవరికి ?.

**పాత సెల్ ఫోన్లకు ప్లాస్టిక్ డబ్బాలు ఇస్తామని గ్రామాలలో తిరుగుతున్న బీహార్ వాసులు గుర్తుర్ లో దొరికిన ఇద్దరు యువకులు?.**

**తొర్రూరు ప్రతినిధి ,జనవరి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** గృహాలలో ఉండే పాత సెల్ ఫోన్లు తీసుకొని ప్లాస్టిక్ సామాన్ ఇస్తామంటూ ఇద్దరు యువకులు గ్రామాలలో పర్యటిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో గ్రామాలలో తిరుగుతూ భారీగా సెల్ ఫోన్ జమ చేసుకుంటున్నారు. ఈ విషయంపై అప్పటి పోలీసులు సెల్ఫోన్లను పాత సామాన్ వారికి ఇవ్వడం వలన వారికి భారీ నష్టం వస్తుందని ఇది సైబర్ నేరగాళ్ల చేతికి వెళితే అందులో ఉన్న డేటా ఆధారంగా ఏదైనా చేయవచ్చని గతంలో పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు?. సెల్ ఫోన్లు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లి అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామాలలో ఉండే



ప్రజలందరికీ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని గుర్తుర్ గ్రామాలలో ఇద్దరు యువకులు పాత సెల్ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ



మంగళవారం తిరుగుతున్న రని తెలిసివపిసి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ స్థానిక తోరూర్ పోలీస్ స్టేషన్ సమాచారం అందించగా సానుకూలంగా స్పందించిన ఎస్సై ఉపేందర్ కానిస్టేబుల్ ను పంపించారు. వారిని అన్ని వివరాలు అడగగా బీహార్ నుండి బతుకుతెరువు కోసం ఈ ప్రాంతానికి రావడం జరిగిందన్నారు మరి ఎప్పుడూ కూడా ఈ గ్రామాన్ని సందర్శించ ని పేర్కొన్నారు. యువకులు ఇద్దరిని కానిస్టేబుల్ తొర్రూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు..

# మాజీ ఎంఈఓ వెంకటనారాయణకు శ్రద్ధాంజలి



**హనుమకొండ : జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల కు చెందిన పిఆర్టీయు రాష్ట్ర మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంఈఓ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కీ.శే చెన్న వెంకటనారాయణ 8 వ రోజు వారి ఫోటోకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబమునకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మందల తిరుపతి రెడ్డి, పలీత శ్రీహరి, బాల్నే రామయ్య, వరంగల్ ఉమ్మడిజిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు దండ కోమల్ రెడ్డి, డిజిటియు రాష్ట్ర అధ్యక్షుడు కొమురయ్య పెండ్యాల, రిటైర్డ్ ఎంఈఓ దుప్పటి మొగిలయ్య, మోహనరావు, గండ్ర మధుసూధన్ రెడ్డి, బూర నారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి, శ్రీకలకండ.కృష్ణ మూర్తి మాజీ మండల అధ్యక్షులు, దుప్పటి సదానందం హెడ్ కానిస్టేబుల్, రవ్వ రమేశ్ , ముచ్చింతల. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ అమౌంట్ ఇంక్రీస్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**● ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్**

**హన్మకొండ,జనవరి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రెడిట్ కార్డ్ అమౌంట్ ఇంక్రీస్ చేస్తాను అని, అమాయకుల క్రెడిట్ కార్డ్స్ నుండి అమౌంట్ ట్రాన్స్ఫర్ చేసుకుంటూ మోసం చేస్తున్న బలోజు అఖిల్ అను వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. బలోజ్ అఖిల్ ఇంతకు ముందు ఎస్బిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేసినప్పుడు తన దగ్గరకు వచ్చిన కస్టమర్స్ ని మోసం చేసి క్రెడిట్ కార్డు అమౌంట్ లిమిట్ ఇంక్రీజ్ పేరుతో మోసం చేసి తన అకౌంట్ లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకోగా సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా విషయం తెలిసిన ఎస్బిఐ బ్యాంకు వారు ఇతనిని పని నుండి తీసివేశారు. ఆ తర్వాత కూడా తాను ఎస్బిఐలో ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నాను అని




చెప్పి తనకు తెలిసిన పాత కస్టమర్ల దగ్గరికి వెళ్లి క్రెడిట్ కార్డు అమౌంటు లిమిట్ ఇంక్రీజ్ చేస్తానని చెప్పి హనుమకొండ కు చెందిన ముగ్గురు బాధితుల దగ్గర నుండి సుమారు రెండు లక్షలు తన అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేసుకున్నాడు అలాగే హుస్నా బాద్కు చెందిన బాధితుని నుండి 1,40,000 ట్రాన్స్ఫర్ చేసుకొని మోసం చేసినాడు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సర్విస్ సెంటర్/ మీసేవ సెంటర్ ,ఇతర రిటైలర్స్ వారు క్రెడిట్ కార్డ్ హోల్డర్ ఫిజికల్ గా మీదగ్గరికి రాకుండా, ఎవరితో అయిన కార్డ్ పంపిన, మరొక వ్యక్తి కార్డ్ తెచ్చి ట్రాన్స్ఫర్ చేయమని చెప్పినా , అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయకూ డదు. ఫోన్లో మాట్లాడి ఓటిపి చెప్పి కూడా అమౌంటు ట్రాన్స్ఫర్ చేయకూడదు ఒక వేళ గుర్తు తెలియని వ్యక్తులు తెచ్చిన కార్డ్స్ తో అమౌంట్ ట్రాన్స్ఫర్ చేసినచో తదుపరి చర్యలకు భాధ్యులు అవుతారని హెచ్చరించారు. నిందితుని వద్దనుండి ఐ20 ఆస్థా కారు మరియు 10000 రూపాయలు నగదు ఒక గూగుల్ మొబైల్ ఫోన్ 30000 విలువ సీజ్ చేసినట్లు తెలిపారు ప్రజలు అప్రమత్తంగా ఉండి బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు సిబ్బంది వారితో క్రెడిట్ కార్డు సంబంధించిన విషయాలు చర్చించాలని కోరారు.

# 50% రాయితీ పై మామిడి ఫ్రూట్ కవర్స్

**కల్లూరు, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం మామిడి రైతులకు 50% రాయితీతో మామిడి కాయలకు కవర్స్ అందించడం జరుగుతుందని ఉద్యాన శాఖ అధికారి జి నగేష్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో గనియతండా లోని బానోత్ రాందాస్ మామిడి కాయలకు రాయితీ పై మామిడి ఫ్రూట్ కవర్లు తీసుకొని మామిడి తోట లోని కాయలకు కవర్లు కట్టగా మంగళవారం తోటని ఉద్యాన శాఖ అధికారి జి నగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి జి నగేష్ మాట్లాడుతూ రైతులు మామిడి కాయలు, నిమ్మకాయ పరిమాణం లో ఉన్నపుడు ఫ్రూట్ కవర్లు కట్టినట్లయితే మంగు, పండు ఈగ నుండి రక్షించవచ్చునని, కాయ రంగు, నాణ్యత, కాయ పరిమాణం పెంచుకోవచ్చునని తెలిపారు. ఫ్రూట్ కవర్ల పై ఉద్యాన శాఖ నుండి ఒక ఎకరాకు 8 వేలు చొప్పున 5 ఎకరాల వరకు 50% రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# గంగాధర విద్యార్థులకు జాతీయ స్థాయి గుర్తింపు



**గంగాధర జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి లో ప్రశంశలు పొందారు. గత సెప్టెంబర్ లో ఆర్ట్ టీచర్ రామానుజాచారి ఆధ్వర్యంలో జరిగిన రంగోత్సవ్ డ్రాయింగ్, కలరింగ్ పోటీ లలో 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఇద్దరికీ ట్రోఫీ లు 16 మంది గోల్డ్ మెడల్స్, 8 మంది సిల్వర్ మెడల్స్, 5 గురు బ్రాంజ్ మెడల్స్ మరియు ఒక విద్యార్థి ప్రత్యేక బహుమతి తో 35 అవార్డులు సాధించారు. పాఠశాలకు విచ్చేసిన ముఖ్య అతిధులు శ్రీమతి పడాల భాగ్యలక్ష్మీ రాజన్న మరియు గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి జాగిరపు రజిత శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఆర్ట్ టీచర్ రామానుజాచారి కి, విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యా కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు వార్డ్ మెంబర్స్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికల హక్కుల బాధ్యత అందరిది

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ**






**వరంగల్ న్యాయవిభాగం, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన కుమారి పొన్నం.శృతిని ప్రత్యేకంగా అభినందించిన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతిని జనవరి 26, గణతంత్ర దినోత్సవం రోజున గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారిచే అందుకోవడం అభినందనీయమని తెలిపారు. బాలికల హక్కులను కాపాడడంలో తన జ్ఞానాన్ని అందరికీ పంచాలని మరియు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అంతమొందించడానికి కేవలం రాతపూర్వకంగా కాకుండా నిజజీవితంలో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ లు పాల్గొన్నారు.

# పుంగనూరులో ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు



**అన్నమయ్య జిల్లా: జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** అన్నమయ్య జిల్లా పుంగనూరు మండల కేంద్రంలో మంగళవారం జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎలక్ట్రిషన్స్ వారు ఘనంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ DE శ్రీనివాసులు హాజరయ్యారు. బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షులు జెండాను ఎగురవేసి ఎలక్ట్రిషన్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో సారే,పూలు, పండ్లు సమర్పించినారు









**గంగాధర జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు కలియుగ దైవం మార్కెట్ రోడ్ కరీంనగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగముగా వాసవీ క్లబ్ కాపుల్స్ కరీంనగర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ రజిత అద్వర్యంలో పద్మావతి అమ్మవారికి పూలు పండ్లు చీర సారె వాసవి క్లబ్ కుటుంబ సభ్యులచే డప్పు చప్పుళ్లతో మేళతాళాలతో 100 భక్తులచేఅమ్మవారికి సమర్పించటం జరిగింది...వాసవీ క్లబ్ వనిత ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి Rc గాయిత్రీ గీతా, సామ లక్ష్మణ్ చందా రవీందర్ అల్లెంకిల ప్రదీప్ జైన అర్చన చకిలం స్వప్నా మహిళలు పాలుగొన్నారు.

# తమ్ముడి స్మృతికి వృద్ధులకు అన్నదానం చేసిన చావరియా కరణ్ సింగ్..



**కరీంనగర్ టౌన్ జనవరి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు, 27 జనవరి 2026న 66వ డివిజన్ వాల్మీకి నగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిల భారత వాల్మీకి మహా పంచాయత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చావరియా కరణ్ సింగ్, ట్రస్ట్ వ్యవస్థాపకుడు వీర మాధవ్ చీపల్లి ఆధ్వర్యంలో నడుస్తున్న వీర బ్రహ్మేంద్ర ఆశ్రమం వృద్ధాశ్రమంలో నిరుపేద వృద్ధులకు భోజనం విరాళంగా అందించారు. ఈ అన్నదాన కార్యక్రమం చావరియా కరణ్ సింగ్ తమ్ముడు చావరియా అర్జున్ సింగ్ వర్ధంతి సందర్భంగా, అతని జ్ఞాపకార్థం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సుమారు 30 మంది వృద్ధులకు భోజనం వడ్డించి, వారి ఆశీర్వాదాలను పొందారు. తమ్ముడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మానవతా విలువలను చాటిచెప్పారని స్థానికులు ప్రశంసించారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న చావరియా కరణ్ సింగ్ సేవాభావాన్ని పలువురు అభినందించారు.

# మంత్రి సీతక్క గారి సమక్షంలో మేడారంలో PRP925 స్మార్ట్ QR ట్యాగ్ ఆవిష్కరణ











**మల్లంపల్లి మండల ప్రతినిధి జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** వాహన భద్రత మరియు పార్కింగ్ నిర్వహణలో ఒక వినూత్న పరిష్కారమైన PRP925 స్మార్ట్ QR ట్యాగ్ను గౌరవనీయులైన మంత్రి సీతక్క గారు ఈరోజు మేడారంలో అధికారికంగా ప్రారంభించారు. మేడారం జాతర వంటి భారీ బహిరంగ వేడుకల సమయంలో ప్రజా భద్రతను పెంపొందించడం మరియు వాహన నిర్వహణను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా ఈ ఆవిష్కరణ జరిగింది. పార్కింగ్ సంబంధిత సవాళ్లు మరియు రోడ్డు ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ స్మార్ట్ QR-ఆధారిత ట్యాగ్ రూపొందించబడింది. వాహనానికి అతికించిన QR కోడ్ను స్కాన్ చేయడం ద్వారా, సంబంధిత పౌరులు లేదా అధికారులు వాహన యజమాని వ్యక్తిగత ఫోన్ నంబర్ను తెలుసుకోకుండానే వారిని లేదా అత్యవసర సంప్రదింపు వ్యక్తులను తక్షణమే సంప్రదించవచ్చు. ఇది అటు గోప్యతను, ఇటు వేగవంతమైన కమ్యూనికేషన్ను నిర్ధారిస్తుంది. ముఖ్య అతిథులు: మిస్టర్ మణికంఠ, ఫౌండర్ & CEO, Amblv టెక్నాలజీస్. PRP925 స్మార్ట్ QR ట్యాగ్ పనితీరును వివరిస్తూ, ఈ వ్యవస్థ వల్ల అక్రమ పార్కింగ్ కారణంగా ఏర్పడే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని మరియు అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించడానికి వీలవుతుందని వ్యవస్థాపకులు తెలిపారు. ప్రమాద సమయాల్లో, ఈ QR ట్యాగ్ ద్వారా కీలకమైన సంప్రదింపు సమాచారాన్ని తక్షణమే పొందవచ్చు, ఇది బాధితులకు వేగవంతమైన సహాయాన్ని అందించి ప్రాణాలను కాపాడటానికి దోహదపడుతుంది. గౌరవనీయులైన మంత్రి సీతక్క గారు ఈ చొరవను అభినందించారు. మేడారం జాతర వంటి జనసమ్మర్థం ఎక్కువగా ఉండే కార్యక్రమాలలో ప్రజా భద్రతను మెరుగుపరచడానికి సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అనుసరించడం ఎంతో ముఖ్యమని ఆమె నొక్కి చెప్పారు. ఇటువంటి ఆవిష్కరణలు ప్రభుత్వం ఆశించే స్మార్ట్ గవర్నెన్స్ మరియు పౌర కేంద్రిత సేవలకు అనుగుణంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

# గంగాధర ఎంపీడీవో కార్యాలయంలో "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు





**గంగాధర జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధరలోనీ ఎంపీడీవో కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానిక ఎస్సై వంశీకృష్ణ "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు అధికంగా జరగడానికి ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనినాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. ఇవి ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్యలని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తీవ్ర ప్రాణ నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతి పౌరుని కర్తవ్యమని అన్నారు. ఈ "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో, అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజలు, యువకులు , పాల్గొన్నారు వారిచే రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని మరియు ఇతరులకు రోడ్డు భద్రత నియమాల గురించి వివరించి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# అన్నదాతల మోటార్ల దొంగలపై ఉక్కుపాదం మోపాలి: బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్

- **ఒకే నెలలో 27 మోటార్ల చోరీతో రైతుల్లో ఆందోళన బాధిత రైతులను పరామర్శించి, ఎస్సైకి ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు**



**కరీంనగర్ జిల్లా,జనవరి27(పీసీడబ్ల్యూ న్యూస్):** అన్నదాతల పాలిట శాపంగా మారిన కరెంటు మోటార్ల దొంగల ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, చోరీకి గురైన మోటార్లను రికవరీ చేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన రైతు నాయకులు మావురం మల్లికార్జున రెడ్డితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత రైతులు ముదిగంటి కళాధర్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నారెడ్డి మధుకర్ రెడ్డి, మిర్యాల తిరుపతి రెడ్డి, దాసరి యుగంధర్ రెడ్డిలను పరామర్శించి వివరాలు సేకరించారు. అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె.రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. చొప్పదండి సర్కిల్ పరిధిలో కేవలం ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు దొంగలను కేవలం "చిల్లర దొంగలు"గా భావించి కఠిన చర్యలకు ఉపక్రమించక పోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు. దొంగలతో పాటు, దొంగిలించిన రాగి, అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని, వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని మోటార్ల దొంగతనాలకు వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ, రైతుల మోటార్లను రికవరీ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ మొదలుకొని చొప్పదండి, జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా అంతర్ జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి, ప్రత్యేక బృందాలను (రాజూవఎఋశ్రీ ఎఋఎం) ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బ్యాంక్ ఉద్యోగుల నిరసన దేశవ్యాప్త సమ్మెకు మద్దతు...




**కరీంనగర్ టౌన్ జనవరి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా కరీంనగర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) టవర్ సర్కిల్ బ్రాంచ్ ఎదుట యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (UFBU) ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఉద్యోగులు, సంఘ నాయకులు పాల్గొని నినాదాలు చేశారు. చేతుల్లో బ్యానర్లతో 5 రోజుల పనిదిన వారం (5`Day Work Week) అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న పని భారాన్ని తగ్గించేందుకు, ఉద్యోగుల ఆరోగ్యం, కుటుంబ జీవన సమతుల్యత కోసం ఐదు రోజుల పనిదిన విధానం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు "బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు అవసరం", "ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సమ్మె కారణంగా కరీంనగర్‌లోని పలు బ్యాంక్ శాఖల్లో లావాదేవీలు నిలిచిపోయాయి. బ్యాంక్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

# మేడం నా భూమి నాకు ఇప్పించండి....

**అక్రమదారుని పై చర్యలు తీసుకోండి...**

**వేలేరు తాసిల్దారు కార్యాలయం ముందు నిరసన.**

**ధర్మసాగర్,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గద్దల కొమురయ్య కు 1981 సంవత్సరంలో కమ్మరిపేట రెవెన్యూ శివారులోని 807/ 12 అప్పటి ప్రభుత్వం ఒక ఎకరం 18 గుంటలు మంజూరు చేసి పట్టా ఇచ్చింది ఆ భూమిని నమ్ముకుని జీవితాన్ని గడుపుతున్న కొమరయ్య అనారోగ్య రిత్య హాస్పిటల్లో ఉంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన జోడుముంతల చిన్న చిన్న ఎల్లయ్య అనే అతను అక్రమంగా అక్రమించి తప్పుడు సాక్షాలతో రికార్డులో ఎక్కించుకున్నాడని ఈ విషయంపై సంబంధిత మండల కార్యాలయం ఆర్డిఓ, కలెక్టర్, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారి ఈరోజు వేలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా




అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధిత కుటుంబం మరియు సంఘాల బాధ్యులు.

సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టాడు ఈకార్యక్రమం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ ) జిల్లా ఆర్గనైజర్ మండల కుమార్ స్వామి నేతృత్వంలో జరగగా సామాజిక కార్యకర్త గురుమిల్ల రాజు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా గద్దల కొమురయ్య భూమిని మరో వ్యక్తి తప్పుడు సాక్షాలతో కాగితాలు సృష్టించి తన పేరుపై ఎక్కించుకోవడం దౌర్భాగ్యమని ఈ విషయంలో బాధితుడు కొమురయ్య గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయ చుట్టూ తిరుగుతూనే ఉన్నాడని అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం సోచనీయం మన్నారు అధికారులు స్పందించకపోతే అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నట్టు అవుతుందని భావిస్తున్నామన్నారు.

తక్షణమే కొమురయ్య భూమిని తాసిల్దారు పరిశీలించి తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమి ఎలా ఆక్రమణకు గురైందో చూసి కొమురయ్య పేరు పై ఎక్కించి పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇదే కాకుండా అక్రమ దారుని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే కొమరయ్యకు మద్దతుగా ప్రజా సంఘాలను కూడగట్టి న్యాయబద్ధంగా భవిష్యత్తు కార్చారాలను చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో దండ నరసింహారెడ్డి, బి వెంకన్న పీపా నాయక్, గూటం సాంబయ్య, బాధిత కుటుంబ సభ్యులు లక్ష్మీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# యస్.బి.ఐ.టి. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

**• ప్రభుత్వ పాఠశాలలకు ఏఐడిజిటల్ విద్య అందించిన 34 మంది విద్యార్థులు**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27)పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐడిజిటల్ విద్య పైలట్ ప్రాజెక్ట్‌లో యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సేవలను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా ప్రశంసించారు.సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఈ ప్రాజెక్టులో పాల్గొన్న 34 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవలను అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ విషయాన్ని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ



పాఠశాల విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంతో పాటు కళాశాల విద్యార్థులకు స్కేల్ అప్ ఇంటర్న్‌షిప్ అవకాశంగా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు.జె.ఎన్.టి.యు హైదరాబాద్ రిజిస్ట్రార్ సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని కె.జి.బి.వి. ఖమ్మం రూరల్, జడ్.పి.హెచ్.ఎస్. సింగరాయపాలెం, టి.ఎస్.ఆర్.ఈ.ఐ.ఎస్. ఎన్కూర్, టి.జి.ఎం.ఎస్. కారేపల్లి పాఠశాలలను తమ కళాశాలకు అప్పగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డావ జి. ధాత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు 8 మంది చొప్పున విద్యార్థులను కేటాయించి, అదనంగా మరో ఇద్దరిని కలిపి మొత్తం 34 మంది విద్యార్థులను ఈ ప్రాజెక్టుకు నియమించినట్లు తెలిపారు.ఈ విద్యార్థులు ఆయా పాఠశాలల్లో నెల రోజుల పాటు ఏఐ, ఈ-లెర్నింగ్, డిజిటల్ విద్యా విధానాలపై శిక్షణలు అందించారని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. వారానికి నాలుగు సెషన్ల చొప్పున నాలుగు వారాల పాటు మొత్తం 16 గంటల కోర్సును అందించినట్లు వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపల్ డావ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ, యస్.బి.ఐ.టి. విద్యార్థులు "అన్నఅక్క"లుగా మెంటర్స్‌గా వ్యవహరిస్తూ చిన్నారులకు ఏఐ టూల్స్, డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన కల్పించారని తెలిపారు. ప్రతి రోజు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి పనితీరు నివేదికలు స్వీకరించి, చివరగా సమగ్ర రిపోర్టును ప్రభుత్వానికి అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులో యస్.బి.ఐ.టి. విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చడంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్‌చార్జీలు నూనె సరిత, యస్.డి. పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డావ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

---

# యువత రాజకీయాల్లోకి రావాలి:కల్వకుంట్ల కవిత

**• అధికారం ఉన్నా లేకున్నా సేవ చేయాలన్న తపన ఉండాలి • నేటి రాజకీయాల్లో యువత సరైన మార్గం ఎంచుకోవాలి**

**హైదరాబాద్ జనవరి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి యువత రాజకీయాల్లోకి రావాలని దృఢ సంకల్పం ఉండాలని,పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయాలన్న తపన ఉండాలని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం యువతలో పెంపొందించుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.చార్మినార్ నియోజకవర్గం హరి బోలి డివిజన్ నుండి రాజేష్ గాయక్వాడ్ కు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ జాగృతి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తుందని, పదవీకాంక్షతో కాకుండా ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ప్రశ్నించే గొంతుకై యువత ముందు వరుసలో ఉండి పోరాడాలని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి యువతకు పెద్దపీట ప్రోత్సహిస్తుందని అన్నారు . రాకేష్(సోను భాయ్) తోపాటు హర్ష్ అస్థానా,కె. శ్రీకర్,శాహి భూషణ్ రాయి అస్థానా, నిలే భూషణ్ రాయి అస్థానా, సచిన్ అస్థానా, ఓంకార్ నరేందర్, శ్రీవాస్తవ్ నరసింగ్, రాజు రూప్ సింగ్ , నిధిన్, సంతోష్, నవీన్, శ్రీకాంత్ గౌడ్,కు తెలంగాణ జాగృతి కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ తనకు ముఖ్యమని ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారాన్ని కోసం సైనికుల పోరాటం చేస్తున్నారని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు కవితక్క పోరాటానికి బయలుదేరారని తెలిపారు.సేవలు ఎక్కడ ఉన్నా ప్రశ్నించే తత్వం తనదని, కవితక్కతో సేవా కార్యక్రమాలో పాలుపంచుకోవాలని అదృష్టంగా భావిస్తున్నానని,జాగృతి పార్టీలో చేరామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జనరల్ సెక్రటరీ నవీనాచారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, చార్మినార్ నియోజకవర్గంలో ఇంచార్జ్ రాధాకృష్ణ, రాము యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




---

# సంగీన్ జామియా మసీదు భూములను కాపాడండి

**• తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన కమిటీ సభ్యులు**

**అన్నమయ్య జిల్లా: జనవరి 27 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు సంగీన్ జామియా మస్జీద్ (రాతిమస్జీదు) భూములను కొందరు వ్యక్తులు ఆక్రమణకు పాల్పడుతున్నారని కమిటీ సభ్యులు చౌడపల్లి మండల తాసిల్దార్ పార్వతి కి వినతి పత్రం అందజేశారు. చౌడేపల్లి మండలం కాటిపేరి గ్రామపంచాయితి అడివినాధునికుంట గ్రామం, గురుమర్దనపల్లి వద్ద భూములకు సంబందించిన పాసుపుస్తకాలు, అడంగల్, 1బి, భూమినమూనా (మ్యాప్) ఎస్.ఎల్.ఆర్. కాపీలు మంజూరు చేయవలసినదిగా కోరడం జరిగిందని సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పుంగనూరు పట్టణంలోని రాతిమస్జీదు అతి పురాతణమైన, ప్రతిష్ఠమైన పేరుగాంచిన మస్జీదు. ఈ మస్జీదు దాదాపు 750 సంవల క్రితం నిర్మించారు. ఆనాటి నవాబులు మరియు రాజులు మస్జీదుపేరుమీద దాదాపు సుమారు 500 ఎకరాల భూమిని ఇనాముగా ఇవ్వడమైనదని,మస్జీదు పెద్దలు ఈ భూమిని కొంతమంది రైతులకు, కౌలుకు ఇవ్వడమైనది అన్నారు. ప్రస్తుతం భూములకు రేట్లు పెరగడం కారణంగా రాతిమస్జీదు



భూములను కొందరు వ్యక్తులు నకిలి పత్రాలు సృష్టించి రాతిమస్జీదు భూమిని తమపేరుమీద అడంగల్, 1బి, పాసుపుస్తకాలు చేసుకొని మస్జీదు వారికి తెలియకుండానే అక్రమముగా ఆక్రమించుకున్నారని అన్నారు రాతిమస్జీదు చెందిన భూముల రికార్డులను పరిశీలించి మస్జీదు భూములను కాపాడి మస్జీదుకు న్యాయం చేయాలని అన్నారు. మస్జీదు భూములను తమపేరు మీద మార్చుకొని అన్యాయముగా ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దారును కోరడమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాతి మసీదు అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి సద్దాం హుస్సేన్, కమిటీ సభ్యులు యూసుఫ్, అంజాద్, రిజ్వాన్‌లు పాల్గొన్నారు.

---

# విద్యాశాఖ ప్రక్షాళనకు నూతన దిశ

**• జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని చర్యలు ఆదర్శప్రాయం**

**• డీఈఓ నిర్ణయాలు ఉపాధ్యాయుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తున్నాయి**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాలో విద్యాశాఖలో ప్రక్షాళన దిశగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) చైతన్య జైని చేపడుతున్న చర్యలు గణనీయంగా మారుతున్నాయి. విధుల్లో చేరినప్పటి నుంచి ఆమె అవినీతి, నిర్లక్ష్యం, అసభ్య ప్రవర్తనకు తావు లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటూ విద్యాశాఖకు కొత్త దిశను చూపుతున్నారు. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిని సర్వీసు నుంచి డిస్మిస్ చేయడం ద్వారా విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారనే సంకేతాన్ని స్పష్టంగా ఇచ్చారు. అలాగే విధి నిర్వహణ సమయంలో రీల్స్ చేస్తూ ప్రైవేటు సంస్థలను ప్రమోట్ చేస్తున్న మరో ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు వేయడం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతను గుర్తు చేశారు.ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్న డీఈవో చైతన్య జైని నిర్ణయాలు ఉపాధ్యాయుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తున్నాయి. విద్యాశాఖలో పారదర్శకత, నైతిక విలువలు, విద్యార్థుల భద్రతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం ప్రశంసనీయమని పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యవస్థను సరిదిద్దుతున్న డీఈవో చర్యలు జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడే అవకాశం ఉందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ అధికారిగా బొడ్డు ప్రసాద్ నియామకం

**• ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**



**హన్మకొండ,జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హనుమకొండ జిల్లా గీసు గొండ మండల కమ్యూనిటీ హెల్త్ అధికారిగా బొడ్డు ప్రసాద్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బొడ్డు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గా, ఎస్సి, ఎస్టీ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా సేవలు అందించి డిపార్ట్మెంట్ లో అన్ని క్యాడర్ ల సమస్యలను సమన్వయ పరుస్తూ అధికారులకు, ఉద్యోగులకు వారిది గా ఉంటూ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. హెల్త్ ఆఫీసర్ల క్షేమ సౌకర్యాలను మెరుగు పరుస్తూ, అనేక కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలు చేపడుతూ గీసుకొండ మండలం హెల్త్ అధికారిగా మరింత సేవ చేసేందుకు ప్రజలకు ఎల్లప్పుడూ శ్రద్ధ వహించి ముందుకు ఉంటానని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఆరోగ్య పరీక్షలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న జీవన శైలి కారణంగా రక్త పోటు మధు మొహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాధులను తొలి దశ లోనే గుర్తించి చికిత్స పొందితే పూర్తిగా నియంత్రించ వచ్చని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నారులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రసాద్ ను పలువురు అధికారులు బి. నెహ్రూ చంద్, వేణుగోపాల్, హనమునాయక్, సాంబయ్య, రమేష్, శ్రీనివాస్, కమలాకర్, ప్రకాష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

● మునిసిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వెల్లడించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

# ప్రశాంత నగరంగా ఖమ్మం









● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ● రోడ్ల విస్తరణతోనే సుందర నగరం

● నగరంలోని 36వ డివిజన్ లో రజక భవన్ నిర్మాణానికి శంఖుస్థాపన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క, సారలమ్మల మేడారం - మహాజాతర

- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

- భక్తజన కోటికి శుభాకాంక్షలు

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వనదేవతలు సమ్మక్క, సారలమ్మల మేడారం మహాజాతర సందర్భంగా భక్తజన కోటికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమ్మక్క, సారలమ్మల పోరాట స్ఫూర్తి, వారి త్యాగనిరతికి ప్రతీక, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే ఆసియాలోనే అతిపెద్ద జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ఇది పేరుగాంచిందన్నారు. అన్ని ధర్మాలను సమదృష్టితో చూసే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్ప దైవభక్తులని, ఆయన పదేళ్ల పాలనలో ఈ జాతరకు మరింత ప్రాచుర్యం తీసుకువచ్చారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకునే వారని తెలిపారు. ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం, సముద్ధరణకు కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్, గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాలను అధికారికంగా నిర్వహించడమనేది కేసీఆర్ పాలనలోనే మొదలైన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అదేవిధంగా బంజారాహిల్స్ నడిబొడ్డున ఆ మహనీయుల పేర్లతో ఆత్మగౌరవ భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించాలని ఆసక్తి చూపే ఆదివాసీ,గిరిజన విద్యార్థులకు 20 లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించి ఆదివాసీ, గిరిజనుల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 28 నుంచి



31వతేదీన వరకు నాలుగు రోజుల పాటు జరిగే మహాజాతరకు తరలివచ్చే భక్తజన కోటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టవలసిందిగా ఎంపీ వద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఖమ్మం అభివృద్ధి ప్రధాత మంత్రి తుమ్మల











- కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్

- 63 లక్షలతో నిర్మించనున్న రజక కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

-2.30 కోట్లతో ట్రంక్‌రోడ్ లో అర్బన్ హెల్త్ సెంటర్ భవన ప్రారంభోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం అభివృద్ధి ప్రధాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. ఖమ్మం నగరం 36వ డివిజన్ లో ఉమెన్స్ కాలేజ్ దగ్గర 63 లక్షలతో నిర్మించనున్న రజక కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ర్యాలీ ఘనంగా జరిగింది. ఖమ్మం ట్రంక్‌రోడ్ లో అర్బన్ మండల తహశీల్దార్ కార్యాలయం సమీపంలో 2 కోట్ల 43 లక్షలు రూపాయలతో నిర్మించబడిన అర్బన్ హెల్త్ సెంటర్ భవనంను మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సభ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు. కార్యక్రమాలను విజయవంతం చేసిన ఖమ్మం 3 టౌన్ ఏరియా ప్రజలకు, పార్టీ శ్రేణులకు, నేతలకు యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

● అన్వర్ పాషాకు రూ.2.20 లక్షల చెక్కు అందజేత

● మంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు



**పాలేరు, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసానిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్. రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ.2,20,000 మంజూరయ్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అల్లం రవికుమార్‌కి ఉత్తమ డివోషనల్ సింగర్ అవార్డు



**కూసుమంచి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కూసుమంచి మండలం కు చెందిన అల్లం రవికుమార్ కి నంది అవార్డు రావడం అభినందనీయం. రుద్రా బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ డివోషనల్ సింగర్ అవార్డును అల్లం రవికుమార్ కు ఇవ్వడం జరిగినది. హనుమాన్ చాలీసా అయ్యప్ప భజనలు, అమ్మవారి భజనలు మని ద్వీప వర్ణన లాంటి హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ తన గానంతో మండల ప్రజల అభినందనలు పొందుతూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందిన అల్లం రవి కుమారుకీ రుద్ర ఫౌండేషన్ శ్రీనివాస రావు హైదరాబాద్ అమీర్పేట సత్యసాయి మేఘమా ఆడిటోరియం నందు ప్రముఖ టీవీ, సినిమా యాక్టర్ సలీం, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు చేతుల మీదుగా నంది అవార్డు ఇవ్వడం జరిగింది. హిందూ సంఘాలు, గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# జమ్మికుంట మున్సిపల్ బిజెపికి అప్పగించండి: అభివృద్ధి చేసి చూపిస్తాం...



- మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ఎన్నికల్లో తరిమి కొట్టాలి..
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో రూ6.5 కోట్లతో చేపట్టనున్న అట్లాటిక్స్ ట్రాక్ నిర్మాణం జమ్మికుంటకే తలమానికం....
- ప్రపంచ అథ్లెటిక్ ప్రమాణాలతో, అంతర్జాతీయ స్థాయి శిక్షణ కోసం రూపొందినున్న ఈ ట్రాక్ ఉత్తర తెలంగాణ క్రీడాకారులకు ఓ వరం...
- బిజెపితోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**జమ్మికుంట,జనవరి27(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలనన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ 15 వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే పట్టణాలను అమృత్ స్కీం లలో చేర్చిందని , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వా నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. మున్సిపాలిటీల, పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో రూ. 6. 5 కోట్ల కెలో ఇండియా నిధులతో నాలుగు లైన్ల అత్యాధునిక సింథటిక్ ట్రాక్ నిర్మాణం కానుందని, ఇది జమ్మికుంట కే తలమానికంగా మారనుందన్నారు. ప్రపంచ అథ్లెటిక్ ప్రమాణాలతో రూపొందునున్న ఈ ట్రాక్ ఉత్తర తెలంగాణ క్రీడాకారులకు ఓ వరం లాంటిదని, ఇక్కడ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందిస్తుందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంటను మరింత అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని , రైల్వే స్టేషన్ ను, పట్టణాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో,, కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుం దని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బి, ఆర్ ఎస్, కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నా రన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజల దీవెనలతో మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

---

## గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యం

- స్పిక్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో 'రంగోలి' సంబరాలు





**కూసుమంచి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని నిర్వాహకులు అన్నారు. ప్రముఖ ఎరువుల సంస్థ స్పిక్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుమారు 21 మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ నైపుణ్యంతో ఆకర్షణీయమైన ముగ్గులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి, వ్యవసాయ అధికారి వాణి, గ్రామ కార్యదర్శి రాళ్లబండి నీరజ, 'శ్రీ మణికంఠ ఫర్టిలైజర్స్' అధినేత పిట్టల కన్నయ్య పాల్గొన్నారు. అనంతరం పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు కంపెనీ ప్రతినిధులు ప్రత్యేక బహుమతులను అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న మిగిలిన కంటెస్టెంట్ అందరికీ ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ అధికారులు మాట్లాడుతూ.. రైతన్నల సంక్షేమంతో పాటు గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ పరశురామ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఎండీ ఆఫ్రిది, జేడీఎంఓ ఎల్లయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాట్రపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం: పాడి రైతులు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి





**హుజురాబాద్,జనవరి27(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య ఆరోగ్య మరియు పునరుత్పత్తి శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ పశుగణాభివృద్ధి వ్యవస్థలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి పెరుమాండ్ల హైమా - బిక్షపతి ప్రారంభించారు. పాడి పరిశ్రమతోనే ఆర్థికాభివృద్ధిఈ సందర్భంగా సర్పంచ్ హైమా - బిక్షపతి మాట్లాడుతూ.. గ్రామంలోని పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తిని పెంచాలని కోరారు. పాడి పశువుల పెంపకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. **125 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు** శిబిరంలో సింగపూర్ పశువైద్యాధికారి డాక్టర్ పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. పశువులలో వచ్చే గర్భకోశ సమస్యల వల్ల పునరుత్పత్తి తగ్గి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఆధునిక చికిత్సా పద్ధతుల ద్వారా పశువులలో పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, పాడిని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 125 పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్, జమ్మికుంట పశువైద్యాధికారి రాజ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ గంగాదారి బిక్షపతి పాల్గొన్నారు. అలాగే గోపాల మిత్ర సూపర్వైజర్ రామ్ రెడ్డి, గోపాల మిత్రులు పెరుమాండ్ల రవీందర్, రమేష్ మరియు గ్రామంలోని అధిక సంఖ్యలో రైతులు తమ పశువులతో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.

## లయన్స్ క్లబ్ సేవలకు గుర్తింపుగా సోదా అనిత రామకృష్ణకు సన్మానం



**హనుమకొండ, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ కమిటీ సభ్యులు, చైర్మన్ నరేంద్ర ఫరక్ నేతృత్వంలో, లయన్స్ క్లబ్ పట్ల విశేష సేవలు అందించిన పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీమతి సోదా అనిత రామకృష్ణ ని ఘనంగా సన్మానించారు.హనుమకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లయన్స్ క్లబ్ సభ్యులు, ఆమె సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలకు ఆమె అందించిన సహకారం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ సభ్యులు సంజయ్ సింగ్, హలో కుమార్ జా, వివేకానందు జా, విజస్ , దేవేందర్ సింగ్, నవీన్ చా, రాజేష్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగ అసోసియేషన్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బానోతు నాగులు, సంఘ నాయకులు ఖమ్మం జిల్లా ట్రెజరర్ నంచర్ల పృథ్వీ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోవిందు కృష్ణయ్య, కేతినేని శ్రీను, సిహెచ్ వేణు, మోహన్, వెంకటేష్, సాంబశివరావు, వీర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



**మేడిపల్లి/ జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి విష్ణుపురి కాలనీలోగలశ్రీ వీరాంజనేయ స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈనెల 25న ప్రారంభమైన 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో విష్ణుపురి కాలనీతో పాటు లేక్ వ్యూ కాలనీ, హ్యాపీ హోమ్స్, ఆర్టీసీ కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, సత్యనారాయణపురం, సాయి ప్రియ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి కనిపించడం లేదు



**రామన్నపేట జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దుబ్బాక గ్రామానికి చెందినా గుండాల మల్లేశ్వరి తన భర్త గుండాల శ్రీనివాస్ వయస్సు 38 సంవత్సరాలు. తేది 03.12.2025 రోజు ఉదయం 12.00 గంటల సమయం లో రామన్నపేట కు వచ్చి. తిరిగి ఈ రోజు వరకు ఇంటికి రాలేదు.ఇంటికి రాకుండా తేది 13.12.2025 రోజు తన తల్లి తో ఫోన్ లో చివరిసారిగా మాట్లాడినాడు. పిర్యాది తన భర్త గురించి బంధువుల దగ్గర మరియు చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము. ఇట్లు డి నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్.

## నూతన కమిటీ ఎన్నిక

**రామన్నపేట జనవరి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి ఆగ్రా ఎంప్లాయిస్ యూనియన్ తరపున రామన్నపేటలో యూనియన్ అధ్యక్షులు దోసపాటి రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఇందులో భాగంగా యూనియన్ సభ్యులు అందరూ హాజరయ్యారు అదేవిధంగా నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది నూతన అధ్యక్షులు వెలుగు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మూసోజు నరేష్ ప్రధాన కార్యదర్శి బెజ్జంకి శివకుమార్ ప్రచార కార్యదర్శి దుప్పెల్లి నాగయ్య కోశాధికారి సోమనబోయిన నాగరాజు కోశాధికారి ఓరుగంటి శంకర్ గౌరవ అధ్యక్షులు బత్తుల రమేష్ సుక్కా కిషన్ సలహాదారుడు దోసపాటి రాజు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది



# మేలో దేవర-2 షూటింగ్

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది.'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

# జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

### సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని నేడు సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.

------

# 'ఉస్తాద్ భగత్ సింగ్' డబ్బింగ్ షురూ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్ధలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.

# కొంటెగా కవ్విస్తున్న మీనాక్షి..




కాస్త గ్యాప్ దొరికితే చాలు సోషల్ మీడియాలో దూరిపోయే సెలబ్రిటీలు ఈమధ్య మరింత ఎక్కువైపోయారు. అందులో భాగంగానే సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ తో పాటు తమ ఉనికిని చాటుకోవడానికి ఇలా అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరికొంతమంది లంగా ఓణీలలో.. చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంక్రాంతి హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి కొంటెగా కవ్విస్తూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంది.

ఎల్లో, మెరూన్ రెడ్ కాంబినేషన్లో ఉన్న లంగావోణీ ధరించిన ఈమె.. తన అందాలతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. కొంటెగా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.." కొంచెం నాటీ..కొంచెం స్వీట్" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం మీనాక్షి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈమె అందాన్ని చూసి అభిమానులు ముగ్ధులు అవుతున్నారు. అంతేకాదు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అద్భుతం అంటూ కొంతమంది కామెంట్లు చేస్తుండగా.. మరికొంతమంది నెటిజన్స్ మీనాక్షి అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ పెడుతున్నారు. ఇంకొంతమంది మీనాక్షి మన ఇంటి అమ్మాయి అంటూ ఎవరికి వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం.

మీనాక్షి మోడల్ గా తన కెరీర్ను ఆరంభించింది. 2018 లో మిస్ ఇండియాగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్ నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది . ఇకపోతే ఈ సినిమా సమయంలోనే సుశాంత్ తో మంచి స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కాస్త అప్పుడప్పుడు కలిసి కనిపించే రేంజ్ కి వెళ్ళింది

# 20 ఏళ్లు పూర్తి చేసుకున్న హ్యాపీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మూవీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటి. కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2006లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం నేటితో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేశారు. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల కాలాన్ని పూర్తి చేసుకున్న వేళ, తన జర్నీలో ఇది అత్యంత ఆనందాన్ని ఇచ్చిన చిత్రమని బన్నీ గుర్తుచేసుకున్నాడు. అద్భుతమైన విజన్‌తో ఈ కథను తెరకెక్కించిన దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహ నటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజా సంగీతాన్ని, సాంకేతిక నిపుణుల కృషిని ప్రశంసిస్తూనే, తన తండ్రి అల్లు అరవింద్ మరియు గీతా ఆర్ట్స్ సంస్థ అందించిన మద్దతును ఆయన కొనియాడారు. మలయాళంలో కూడా ఘనవిజయం సాధించి అక్కడ బన్నీకి బలమైన ఫ్యాన్ బేస్‌ను సంపాదించి పెట్టిన ఈ సినిమా జ్ఞాపకాలను అభిమానులు ప్రస్తుతం ట్రెండ్ చేస్తున్నారు.

# ఇది ఫ్లెక్సీ కాదు... కొత్త సినిమా ప్రకటన!




ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర వినూత్న ఆలోచనలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేయడం ఆసక్తికరంగా మారింది. సాధారణ ఫ్లెక్సీలా కాకుండా, సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ ప్రకటన సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల 'షో టైమ్ - సినిమా తీద్దాం రండి' పేరుతో మూవీ మేకింగ్ రియాలిటీ షోను ప్రకటించిన అనిల్ సుంకర, ప్రతిభావంతులైన కొత్తవారికి అవకాశాలు కల్పించాలనే తన ఆశయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఏటీవీ ఒరిజినల్స్ బ్యానర్‌పై కొత్త నటీనటులతో రూపొందించే చిత్రానికి 'ఎయిర్‌ఫోర్స్ బెజవాడ బ్యాచ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు.విజయవాడలోని ఓ ప్రముఖ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యానర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మట్టివాసనతో, వినోదాత్మక సందేశంతో రూపొందించిన ఈ ప్రకటన ప్రత్యేకంగా నిలుస్తోంది. 'అమెరికాకి వెళ్లి మా బెజవాడ బ్యాచ్‌ని ఖాళీగా తిరక్కండిరా, ఏదో ఒక పని చేసుకోమని సలహాలు ఇచ్చేంత స్థాయికి ఎదిగిన మా అర్జున్‌కు స్వదేశాగమన శుభాకాంక్షలు' అనే సంభాషణ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయవాడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం, నిరుద్యోగులైన నలుగురు యువకుల జీవితాల్లో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా రూపొందుతోంది. వారు తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే కష్టాలు, ప్రతికూల పరిస్థితులను ఎలా అధిగమించారు? చివరికి ఎలా విజయం సాధించారు? అనేదే ఈ చిత్ర కథాంశం.



# రణబాలిలో ఎఐ ఉపయోగించలేదు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రాబోతున్న 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ వీడియోలోని అద్భుతమైన విజువల్స్ చూసి, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొందించినదని పలు జర్నలిస్ట్‌లతో పాటు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వార్తలపై దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ స్పందిస్తూ.. 'రణబాలి' గ్లింప్స్‌లో ఎక్కడా ంఏ వాడలేదని స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇందులోని ప్రతి ఫ్రేమ్‌ను సాంకేతిక బృందం ఎంతో కష్టపడి సంప్రదాయ పద్ధతుల్లోనే డిజైన్ చేసిందని, కేవలం ఈ చిన్న వీడియో కోసమే తమ టీమ్ కొన్ని నెలల పాటు శ్రమించిందని ఆయన వెల్లడించారు. 'టాక్సీవాలా' తర్వాత రాహుల్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా 1854 -1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోంది. రష్మిక మందన్న 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. విజయ్ దేవరకొండను ఒక వీరుడిలా చూపిస్తూ భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న విడుదల కానుంది.